
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 21 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# వైసీపీలో నెంబర్ 2 చర్చ



**ఉత్కంఠభరితంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మారాయి.**

**(వైసీపీ) అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారనే వార్తలు**

**టీడీపీ అనుకూల మీడియా ఈ అంశంపై డేట్, టైం ఫిక్స్ చేసి ఊహాగానాలను రేకెత్తిస్తోంది**

**లిక్కర్ స్కామ్‌తో జగన్ అరెస్ట్ అనివార్యమని కొన్ని మీడియా సంస్థలు జోస్యం చెబుతున్నాయి**

**బెంగళూరులో జగన్‌ను అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో గంటలపాటు తిప్పి తీసుకొస్తారని ప్రచారం**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారనే వార్తలు సోషల్ మీడియాలో కోడై కూస్తున్నాయి. టీడీపీ అనుకూల మీడియా ఈ అంశంపై డేట్, టైం ఫిక్స్ చేసి ఊహాగానాలను రేకెత్తిస్తోంది. లిక్కర్ స్కామ్‌తో జగన్ అరెస్ట్ అనివార్యమని కొన్ని మీడియా సంస్థలు జోస్యం చెబుతున్నాయి.సోషల్ మీడియాలో వైఎస్ జగన్ అరెస్ట్ గురించిన చర్చలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కొందరు టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు 2023 సెప్టెంబర్‌లో అరెస్టైన సంఘటనతో జగన్ అరెస్ట్‌ను పోల్చుతూ, బెంగళూరులో జగన్‌ను అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో గంటలపాటు తిప్పి తీసుకొస్తారని ప్రచారం చేస్తున్నారు. ఈ వార్తలు రాజకీయ కక్షసాధింపు చర్యలా, లేక నిజమైన చట్టపరమైన విచారణలా అనే సందేహాలను రేకెత్తిస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌తో జగన్‌ను ముడిపెట్టే ప్రయత్నాలు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత తీవ్రమయ్యాయి.అయితే, ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం అనేది చట్టపరంగా, రాజకీయంగా సునిశితమైన విషయం. ఇది రాష్ట్రంలో పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనాలను సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ విషయాన్ని అధికార పక్షం జాగ్రత్తగా నిర్వహిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వైఎస్ జగన్‌కు అరెస్ట్ అనుభవం కొత్త కాదు. 2012లో అక్రమ ఆస్తుల కేసులో ఆయన 16 నెలల పాటు జైలు శిక్షను అనుభవించారు. ఈ అనుభవం ఆయనను రాజకీయంగా మరింత బలోపేతం చేసిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత అరెస్ట్ సమయంలో కూడా వైసీపీ క్యాడర్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టి, జగన్‌కు సానుభూతి సేకరించింది. ఈ నేపథ్యంలో, జగన్ ఇప్పుడు కూడా ఏ రాజకీయ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు.అరెస్ట్ ఊహాగానాల నడుమ, జగన్ తన దృష్టిని పార్టీ సంస్థాగత నిర్మాణంపై కేంద్రీకరిస్తున్నారు. తాడేపల్లిలో ఇటీవల జరిగిన సమావేశాల్లో ఆయన పార్టీ నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ వ్యూహంలో భాగంగా..జిల్లా స్థాయిలో అధికారం వికేంద్రీకరణ: 26 జిల్లాల్లోని వైసీపీ నాయకులకు స్థానిక స్థాయిలో కార్యక్రమాలు, నిరసనలు, ఆందోళనలు స్వతంత్రం గా నిర్వహించే అధికారం కల్పించారు. జగన్ అరెస్ట్ జరిగితే, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ క్యాడర్ సమన్వయంతో ఆందోళనలు చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సంస్థాగత నిర్మాణం: 36 మంది పీసీసీ సభ్యులు, 10 మంది రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో పాటు అసెంబ్లీ, మండల, గ్రామ స్థాయిలో కమిటీల నియామకం జరుగుతోంది. ఈ బలమైన నిర్మాణం ద్వారా ఏ రాజకీయ సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు వైసీపీ సిద్ధమవుతోంది

## కీలక రాజకీయాంశాలపై వైఎస్ జగన్ ప్రెస్‌మీట్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రేపు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. కీలక రాజకీయ అంశాలపై ఆయన మీడియా ద్వారా ప్రజలకు సందేశం ఇస్తారని పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో పాటు ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తగినంత సమయం మైక్ ఇవ్వని పరిస్థితుల్లో తాను మీడియా ముందుకు వచ్చి మాట్లాడతానంటూ వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తొలినాళ్లలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అధికారంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతీకార రాజకీయాలను ఆయన ఎండగడుతూ వస్తున్నారు. అంతేకాదు.. గత వైఎస్సార్‌సీపీ హయాంలో కొనసాగిన సంక్షేమం ఆగిపోవడం, ఉద్దేశపూర్వకంగా అన్ని వర్గాల లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుండడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రేషన్ డెలివరీ వాహనాలను నిలిపివేయడం లాంటి.. తాజా అంశాలపైనా ఆయన మాట్లాడే అవకాశం కనిపిస్తోంది.

## కార్యకర్తల బాధ్యత తీసుకుంటా.. ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి:**

వైకాపా హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు. హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము - మిగతా3లో

## యోగాకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని మోదీ

- ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా
- ప్రపంచంలో అన్ని దేశాల్లో నిర్వహించుకునే కార్యక్రమం యోగా
- ఇది కొద్ది మందికో, కొన్ని ప్రాంతాలకో పరిమితమైంది కాదు
- ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని - మిగతా3లో



## సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- సంఘటనా స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి
- ఆపరేషన్‌లో చాలా మంది మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారని అంచనా.
- మావోయిజం ముప్పును తొలగించేందుకు, ప్రజలకు శాంతియుత, ప్రగతిశీల జీవితాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- కేంద్రం కీలక ఆవిష్కరణ
- మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు
- 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ
- ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఓటి హెచ్చరికలు
- అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ

# వై నాట్ పులివెందుల...

**కడప :** ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు



సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్?టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది.మహానాడు వేదికగా?పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# అందుబాటులోకి పురమిత్ర సేవలు గంటల్లో సమస్యలు పరిష్కారం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై? అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్ట్స్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌ను వినియోగిస్తున్నారు.

## మత్తెక్కిస్తారు... మైమరిపిస్తారు..దోచేస్తారు..

**విజయవాడ :** అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు.మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి టార్గెట్.ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు.యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు.పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా పీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు.

## యోగాకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్తల బాధ్యత తీసుకుంటా.. ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా: లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ ధైర్యం చెప్పారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని నిర్ణయించారు.

## రేషన్... పరేషాన్..

**ఒంగోలు :** ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికేట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తు?న్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులుంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...

**తిరుపతి :** విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.విజయ వాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు.వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగ ళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ-బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు

# సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి





- : జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
- : సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం ప్రతినిధి అనంతపురం, మే 21 :** జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు దృష్టికి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాలలో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు.

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా లేదా అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు.గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్లు నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు.పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2000 వరకు తక్కువ కాకుండా ఓపీలు చూడడం జరుగుతుందని అందుకు అవసరమైన ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నాలుగైదు నెలలో ఆసుపత్రిలో గాడిలో పడిందని ప్రతి రోగికి తగిన చికిత్స అందించాలని కోరారు



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లు లేక ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, పేదవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత ఐదు ఏళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేదన్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024 లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డిటిని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు. ఇలా పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవికే వన్నె తెచ్చే నాయకుడు నారా లోకేష్





- ఎంపి కేశినేని శివనాథ్
- తిరువూరులో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు
- టిడిపి జెండా ఆవిష్కరించిన నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి, అబ్జర్వర్ సుఖవాసి శ్రీనివాస్

**అంకుశం ప్రతినిధి విజయవాడ మే 21:** తెలుగుదేశం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి హెూదాలో వున్న విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి మంది సభ్యత్వాలు పార్టీలో నమోదు కావటం జరిగింది. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీలో లేని విధంగా రికార్డ్ క్రియేట్ చేసిన యువ నాయకుడు లోకేష్ కి మహానాడు లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పదవి ఇచ్చినా ఆ పదవికే వన్నె తీసుకువస్తాడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. యువనాయకుడు నారా లోకేష్ కి ఉన్నత పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తిరూవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి లెదర్ పరిశ్రమకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

తిరువూరు నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం బుధవారం పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయటంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. మిని మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సభాధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి వున్న నాయకులు ఈ నియోజకవర్గంలో వున్నారు. 43 ఏళ్లుగా పార్టీకి సేవ చేయటమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. పదువులు వచ్చిన రాకపోయినా పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారన్నారు. తిరుపూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పాత తరం కొత్త తరం కలయిక అన్నారు. ఇటువంటి నాయకులు, కార్యకర్తలు వున్న తిరువూరు నియోజకవర్గం అబివృద్ధి కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందు నిలబెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి బలం బలగం కార్యకర్తలే అంటూ ఉత్సాహపర్చారు. పదవులు అందరి రాకపోవచ్చు...రాలేదని బాధపడకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.పదవులు రాని కార్యకర్తలు నాయకులు వర్ల రామయ్య, నెట్టెం రఘురామ్ లను ఆదర్శం తీసుకోవాలన్నారు. కొన్ని పరిస్థితుల కారణంగా తనకి పదవి ఆగిన కూడా క్రమశిక్షణ గల నాయకుడిగా వర్ల రామయ్య రోజు కష్టపడతున్నారని తెలిపారు. అలాగే మంత్రిగా చేసిన నెట్టెం రఘురామ్ కూడా పదవి ఆశించకుండా తనంతట తానుగా ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రతిపాదించాడు. వీరిద్దర్ని కార్యకర్తలు ఆదర్శం తీసుకోవాలన్నారు.తనకి ఎప్పుడు అండ దండగా వుంటూ సమయానికి తగిన సలహాలు ఇస్తూ నడిపిస్తున్న వర్ల రామయ్య, నెట్టెం రఘురామ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ , మాదల హరికృష్ణ (కిట్టు) లతోపాటు టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మారెమ్మ జాతర లో పాల్గొన్న పరిటాల శ్రీ రామ్

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 21:** నియోజకవర్గం,ముదిగుబ్బ మండలం,గుడ్డంపల్లి తండా లో జరగుతున్న మారెమ్మ స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ సందర్భంగా అక్కడ తన అభిమానులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసారు.



## శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**కనిగిరి మే 21 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగల దిన్నె గ్రామంలో బుధవారం శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, తిరగల దిన్నె బూత్ కమిటీ ఇన్చార్జ్ ఆవుల రమణమ్మ, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని సూర్య, తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. తిరగల దిన్నె గ్రామస్తులు మల్లె బోయిన గురుబ్రహ్మం, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజా, శివరామయ్య, బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యులు బొట్ల నాగార్జున, బొట్ల కోటయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, నాగేంద్ర తదితర గ్రామస్తులు విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కృషి, పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం

సమాజ సేవ కోసమే ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్

200 మంది విద్యార్థులు కు ప్రతిభ అవార్డ్ లు పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ మంత్రి సవితమ్మ





**అంకుశం ప్రతినిధి పెనుకొండ , మే 21** ప్రతి మనిషి కృషి, పట్టుదల రెండు ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులువు అవుతుందని మంత్రి సవితమ్మ అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. పెనుకొండ క్యాం పు కార్యాలయం లో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల లో చదివి 10 వ తరగతి లో అత్యధిక మార్కులు ఇంటర్ మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కు SRR చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చెనేత జౌళి శాఖామంత్రి వర్యులు సవితమ్మ గారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సమాజ సేవకోసమే %ూ==% చారిటబుల్ ట్రస్ట్ ఉందని మంత్రి సవిత మ్మ అన్నారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని దేశాన్ని గడ గడ లాడించిన కరోనా సమయంలో నియోజకవర్గంలో ఎంతోమంది కి ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు చేశామన్నారు. సంకల్పం మంచిదైతే విజయం తనంతట తానే దరి చేరుతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తే జీవితంలో ముందుకెళ్లడం పెద్ద పనేమీ కాదు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతిఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రతిభా పురస్కారం- సేవా పురస్కారాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప గారు ,పలువురు కూటమి నాయకులు ట్రస్ట్ డైరెక్టర్లు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

## కొందరు జ్ఞాపకార్థం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో సేవాకార్యక్రమాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 21:** పడాల రామకృష్ణారెడ్డి భార్య పడాల భామ రాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు పడాల వీర రాఘవ రెడ్డి సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి లో ఉన్న శ్రీ తీతలి రామిరెడ్డి మంగాయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దల సౌకర్యార్థం 25 కేజీల బియ్యం, రస్క్, బిస్కెట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది మరియు అనపర్తి ప్రాంతంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో పిల్లల సౌకర్యార్థం సిలింగ్ ఫ్యాన్, చాపలు, బిస్కెట్లు రస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సంస్థ గౌరవ అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి , వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భారత సైనికుల సేవలకు గౌరవంగా,

# ఎస్ ఆర్ ఐ టి కళాశాల రూ.10 లక్షల విరాళం





**– మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 21:** దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ. 10,00,000/- (పది లక్షలు రూపాయలు) విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు.

ఈ విరాళం ముఖ్యంగా ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించబడింది. ఈ సందర్భంగా, SRIT కళాశాల ఛైర్‌పర్సన్ శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే) మరియు వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ & ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుండేశ్వర ఎన్.వి. , కర్ణల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ: "దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరపున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం."ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు... మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా. ఈ చర్య ద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే లక్ష్యం."

# యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి







**- : యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలి**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**- : అనంతపురం ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**

**అంకుశం న్యూస్అనంతపురం, మే 21 :** ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు గురురాజారావు, కృష్ణవేణిలు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా మంత్" ఈరోజు నుంచి మొదలైందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్ ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఆ యాప్ లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చన్నారు.

- ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామకుమార్, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎస్డిఓ ఉదయ్ భాస్కర్, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 24న సత్యసాయి జిల్లా మహానాడు

**ఈనెల 24 న జరిగే సత్యసాయి జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవితా కందికుంట ప్రసాద్ శాసనసభ్యులు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు ,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప**





**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 21:** శ్రీ సత్య సాయి జిల్లా మహానాడుపుట్టపర్తి మండలం కప్పలబంద వద్ద జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి సవితమ్మ తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప,%జ%కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ,ఇతర టీడీపీ నాయకులు బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు ,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సవిత ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆది నారాయణ, బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప ఆదినారాయణ రెడ్డి , మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ , సాలెక్క గారి,శ్రీనివాసులు , శ్రీ రామ్ నాయక్ బొమ్మయ్య , రామారావు, లక్ష్మీపతి , గంగన్న ,టీడీపి నాయకులు కృష్ణ మోహన్ నాయుడు గారు ,తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు


## భారత సైనికుల సేవలకు గౌరవంగా,

## ఎస్ ఆర్ ఐ టి కళాశాల రూ.10 లక్షల విరాళం

**– మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 21:** దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ. 10,00,000/- (పది లక్షలు రూపాయలు) విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు. ఈ విరాళం ముఖ్యంగా ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించబడింది. ఈ సందర్భంగా, SRIT కళాశాల ఛైర్‌పర్సన్ శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే) మరియు వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ %ఛ% ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుండేశ్వర ఎన్.వి. , కర్ణల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ: "దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరపున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం."ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు%౫% మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా. ఈ చర్య ద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే లక్ష్యం."






## యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ

## రాజీవ్ గాంధీ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 21:** యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు. రాజీవ్ గాంధీ హయాంలో పేదలకు అండదండగా ఉన్నారని తెలిపారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాహిర్, కలీం, మునాఫ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల

## రాయితీపై వెంటనే ఇవ్వాలి

**- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించిన సత్య కుమార్.**

**- రెండు రోజుల్లోగా పంపిణీ మొదలుపెట్టాలని కలెక్టర్ , డిఏఓలను ఆదేశించిన మంత్రివర్యులు**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**



**అంకుశం న్యూస్ ధర్మవరంజిల్లా, 21 :-** ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు బుధవారం చర్చించారు. వేరుశనగ మరియు కంది సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడు గారిని వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రివర్యులు సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్ కి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ గారు సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు డిఏఓ తో కూడా మాట్లాడారు. కలెక్టర్ గారికి మరియు డిఏఓ కు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని , నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు . రైతుల పక్షాన నిలబడి నాణ్యమైన విత్తన కాయలను అందజేయడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారికి సత్యసాయి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## రాప్తాడు నియోజకవర్గ

## మినీ మహానాడు నసనకోటలో రేపు

**నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా మహానాడు**

**పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**




**అంకుశం న్యూస్ అనంతపురం మే 21:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న మినీ మహానాడులలో భాగంగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా గత రెండేళ్లుగా జరిగిన పరిణామాలు, పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు వంటి అంశాల గురించి చర్చించనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు, కండువా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా మహానాడు వేదికగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు......

## టిడిపి అధ్యక్షులు కొవ్వూరి జన్మదిన

## వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి

**టిడిపి లో పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది-దత్తుడుశ్రీను**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 21:** అనపర్తి మండలం అనపర్తిలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకరరెడ్డి,మల్లిడి ఆదినారాయణరెడ్డి బ్రదర్స్,వర్తక సంఘం అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, కర్రి శేషారత్నం,కొప్పవరం వెంకటరామారెడ్డి,బాసి, దత్తుడు శ్రీను వియ్యంకుడు జగ్గిరెడ్డి, దేవదానందరెడ్డి (బాబా), ఓగిరెడ్డిరాధ, ఎల్ ఐ.సి అశోక్,సూర్య ప్రకాష్, వైజాగ్ శ్రీను,అనపర్తి మండల, టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.